అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి



గుండూరులో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

కల్వకుర్తి రూరల్, మార్చి 11: గ్రామాల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గుండూరులో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను తెలియజేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించి కేటాయించడంతో గ్రామాల్లో కూలీలకు కూలి గిట్టు బాటు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటప్రకారం రుణమాఫీ ఇంకా గ్రామాల్లో చాలా మంది రైతులకు అందలేదని, రుణమాఫీతో పాటుగా రైతు భరోసాను రైతుల ఖాతాలలో జమచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జంగయ్య, కృష్ణయ్య, సాయిలు, బాలస్వామి, సుధాకర్, జంగయ్య పాల్గొన్నారు.

భీమ్ దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

అచ్చంపేటలో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

లింగాల, మార్చి 11: జ్ఞాన సమాజాన్ని నిర్మించడమే భీమ్ దీక్షా ఉద్దేశమని స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏకలవ్య కూడలిలో భీమ్ దీక్షా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో ఈ నెల 15న అక్షరం, ఆరోగ్యం, ఆర్థికమనే మూడు అంశాలపై భీమ్ దీక్షా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి సంపత్‌కుమార్, జిల్లా అసెంబ్లీ ఉపాధ్యక్షుడు రాము, నాయకులు రాజీవ్, జగదాగ్ని, కిరణ్ కుమార్, అశోక్, బాబు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కొల్లాపూర్ రూరల్, మార్చి 11: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహానీయుల స్ఫూర్తితో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ బన్సీలాల్ బీమ్ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను వివరించారు. సభ్యులు మోహన్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో ఈ నెల 15న అక్షరం, ఆరోగ్యం, ఆర్థికమనే మూడు అంశాలపై భీమ్ దీక్షా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మోహన్‌కుమార్, శేఖర్, కలమంద శేఖర్, మధు, పసుపుల కురుమయ్య, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పరశురాములు

వంగూరు, మార్చి 11: ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు ఇచ్చిన తీర్పును కేవీపీఎస్ స్వాగతిస్తుందన్నారు. ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరు గురికి జీవితఖైదు విధించడంతో పరువు హత్యలకు పాల్పడేవారికి ఇదో గుణపాఠమన్నారు. ఈ తీర్పు నేపథ్యంలో ప్రణయ్ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు శ్రీకాంత్, మురళి, నాగయ్య, సురేశ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణం ఆపాలని వినతి

తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

బల్మూర్, మార్చి 11: మండల కేంద్రంలోని కొండనాగుల సమీపంలో నిర్మిస్తున్న ఉమమహేశ్వర రిజర్వాయర్ నిర్మాణాన్ని రైతుల అనుమతి లేకుండా పనులు చేపట్టడం చట్ట విరుద్ధమని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. ఉమమహేశ్వర రిజర్వాయర్ కింద భూములు కొల్పోతున్న రైతులు మంగళవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మించాలనుకుంటే పక్కనే ఉన్న రుసూల్ చెరువు రిజర్వాయర్‌గా మార్చాలన్నారు. రైతుల అనుమతి లేకుండా ప్రభుత్వం నుంచి సర్వేలు, తవ్వకాలు చేపట్టొద్దని ఇప్పటికే హైకోర్టులో ఫిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. రుకుమారెడ్డి, వెంకట్‌స్వామి, ఇంద్రాసోరెడ్డి, శివశంకర్, నాగయ్య, మధు, శంకర్, శ్రీను, తిరుపతయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

ఇమామ్, హఫీజ్‌లకు సన్మానం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 11 : జిల్లా కేంద్రంలోని మసీద్‌ల్లో రంజాన్ మాసం సందర్భంగా హఫీజ్, ఇమామ్, మౌజన్‌లను సన్మానించారు. జిల్లాలోని బిన్‌మహపూజ్ మసీద్‌లో మాజీ వార్డు సభ్యుడు మహమ్మద్‌గౌస్ ఆధ్వర్యం లో శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒక్కపొద్దు ఉన్న ముస్లింలకు భోజనాలు ఏర్పాటు చేశారు. మత పెద్దలు సాధిక్‌పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **B. ALLAIAH** S/o **B. SAILU,** age:33 years, Occ: Employed, R/o H.No. 4-115, Narsaipally Village, Kodair (M), Nagarkurnool Dist., I have changed my name as **B. SAI CHANDRA** in future for all the purposes.

NT-MBNR

CHANGE OF NAME

I, **DEVARAPOGU ARJUNAIAH** S/o **D. CHINNAIAH,** age:34 years, Occ: Employed, R/o H.No. 1-149, Jawaipally Village, Kollapur Mandal, Nagarkurnool Dist., I have changed my name as **DEVARAPOGU ARJUN** in future for all the purposes.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHORT TERM COACHING

SRI CHAITANYA JUNIOR COLLEGE uppal 45 days BIPC NEET and MPC EAMCET. Contact **K.ASHOK REDDY,** AO. **9441884705.**

NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కన్నీటి సంద్రమైన ముకురాల

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 11: ముకురాల కన్నీటి సంద్రమైంది. ఎవ్వరిని కదిలించినా..అయ్యో ఎంత ఘోరం అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. కుటుంబం మొత్తం తనువులు చాలించి విగతా జీవులుగా కనిపించడంతో గ్రామమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి పాల్పడటంతో ముకురాలలో విషాదఛాయలు అలుముకున్నాయి

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు..

మండలంలోని ముకురాలకు చెందిన కొత్త చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబంతో హైదరాబాద్‌లోని హబ్సీగూడలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. చంద్రశేఖర్ రెడ్డి(40)కి భార్య కవిత రెడ్డి (36) కూతురు శ్రీల తెలెడ్డి (13) కొడుకు విశ్వంత్‌రెడ్డి (10) ఉన్నారు. ఆరు నెలల క్రితం వరకు నారాయణ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా చంద్రశేఖర్ రెడ్డి పనిచేశాడు. ఆరు నెలలుగా ఉద్యోగం లేక పోవడంతో ఆర్థిక పరమైన పరిస్థితులను ఎదుర్కొవాల్సిన గడ్డు పరిస్థితులు వచ్చాయి. కూతురు శ్రీలత అబిడ్స్‌లోని పిజీపాఠశాలలో 9వతరగతి, విశ్వంత్ హబ్సీగౌడ్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో ఐదోతరగతి చదువుతున్నారు. సోమవారం సాయంత్రం నుంచి బంధువు ఒకరు ఫోన్ చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి స్పందించకపోవడంతో ఆయన నేరుగా ఇంటికి వచ్చారు. తలుపులు వేసి ఉండటంతో అనుమానం వచ్చిన బంధువు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు తలుపులు తీసి చూడటంతో చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన భార్య, పిల్లలు విగతా జీవులుగా కనిపించారు. చంద్రశేఖర్ రెడ్డి, ఆయన భార్య ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడగా, ఆయన పిల్లలు ఇద్దరు విషం తీసుకుని మంచంపై విగతాజీవులయ్యారని బంధువులు చెప్పారు.

కూతురు, కొడుకుకు విషం ఇచ్చి..

ముందుగా కూతురు, కొడుకుకు విషమిచ్చినట్లు అనుమానిస్తున్నారు. వారు చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత

శ్రీలత (ఫైల్)

విశ్వంత్‌రెడ్డి (ఫైల్)

కవిత (ఫైల్)

చంద్రశేఖర్‌రెడ్డి(ఫైల్)

భార్య భర్తలిద్దరు బెడ్రూంలో ఒకరు, హాల్‌లో ఒకరు ఊరేసుకుని చనిపోయారు. తమ చావుకు ఎవ్వరు కారణం కాదని, ఉద్యోగంలో ఉన్నతి లేక పోవడం, ఆర్థిక, అనారోగ్య సమస్యలు అంటు సూసైడ్ లెటర్ రాసుకున్నారు. తాము చనిపోయాక కొడుకు కూతురు బతికితే వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందనే బాధతోనే కొడుకు, కూతురు చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాతనే వారు ఆత్మహత్య చేసుకున్నారని బంధువులు చెబుతున్నారు.

సాయంత్రానికి గ్రామానికి చేరుకున్న మృతదేహాలు..

గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం పోలీసులు నలుగురి మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు..

సాయంత్రం దాదాపు ఏడుగంటలకు చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలేదీక్షలు

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, మార్చి 11: ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లను, ఫలితాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో రిలే దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే బిల్లును ఆమోదం చేసి ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు అగ్రస్వామి, రామకృష్ణ, పరుశురాము, మధు, విజయ్, సురేశ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

కోడేరు, మార్చి 11: సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది సోమనాథ్, యాప చెట్టులాలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 11: సావిత్రి బాయి పూలే వర్ధంతిని మండలంలోని కల్వకోలులో బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి విజేయుడు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

మిర్యాల పావనీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, మార్చి 11: అనారోగ్యంతో మృతిచెందిన తెలంగాణ జాగృతి జిల్లా నాయకురాలు మిర్యాల పావనీ కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి పరామర్శించారు. కల్వకుర్తిలో పావనీ ఇంటికి వెళ్లిన ఆయన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, మార్చి 11: మండలానికి చెందిన జంగిలి ఇదమయ్య, బిట్టి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ. 5వేల చొప్పున ఇరు కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ జ్యోతినిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, ప్రసాద్, సతీశ్, గణేశ్ ఉన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

బిజినేపల్లి, మార్చి 11: మండలంలోని వెల్గొండలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రఘునందన్‌శర్మ మాట్లాడుతూ ఎంతో మందికి దారి చూపే ఉపాధ్యాయలోకం గురించి పిల్లలకు వివరించారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇద్రీస్, భీమయ్య, నిరంజన్, ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే దివ్యాంగ విద్యార్థుల ప్రగతి సాధ్యం

- అదనపు కలెక్టర్ అమరేందర్

నాగర్‌కర్నూల్, మార్చి 11: విద్య ద్వారానే దివ్యాంగ విద్యార్థుల ప్రగతి సాధ్యపడుతుందని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ ఆవరణలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. 0–18 ఏళ్లలోపు వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గత సంవత్సరం ఆగస్టు నెలలో పరీక్షలు నిర్వహించి 102 మంది దివ్యాంగులకు 12లక్షలతో 233 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో 78వినికిడి పరికరాలు, 22 చక్రాల కుర్చీలు, 36 సీపీ కుర్చీలు, 16 రొటేటర్స్, 20కుర్చీలు, 5 బ్రెయిలీ కిట్స్, 2 సుకన్య కేర్ కిడ్స్, 93 ఎంఎస్ఐ ఈడీ కిట్స్, 9 పుట్ ఆర్థోస్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్ స్వర్ణధామకంగా మారుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. అంధులైన దివ్యాంగులకు ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారిని న్యాయమూర్తులుగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్ కల్పించాయన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, కో–ఆర్డినేటర్ వెంకటయ్య, సునీత, ప్రకాశ్, రాఘవేందర్, శ్యామ్, శ్రీలత, రేణమ్మ, వసంత, విజయలక్ష్మి, విజయ, జయప్రకాశ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్‌రూరల్, మార్చి 11 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈనెల 17, 18వ తేదీల్లో జరిగే 48గంటల ధర్నాను విజయవంతం చేయాలని శిశు సంక్షేమ జిల్లా అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాను ఉద్దేశించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనాలు, మినీ అంగన్‌వాడీ సెంటర్లు, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 60శాతానికి నిధులను తగ్గించి అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు గ్రాటివిటీ వర్తింప జేయాలని కోర్టు స్పష్టం చేసినా ప్రభుత్వాలు వారితో పని చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన అంగన్‌వాడీ టీచర్లకు సూపర్ వైజర్ ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని, ఈనెల 17, 18వ తేదీల్లో జరిగే సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు గీత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.

శిశు సంక్షేమశాఖ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మహాసభలకు తరలిన ఆరెకటికలు

అచ్చంపేటనుంచి బయలుదేరిన ఆరెకటికలు

అచ్చంపేటటౌన్, మార్చి 11: హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభకు మంగళవారం ఆరెకటికలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అచ్చంపేట నుంచి భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు మండికారి లక్ష్మణ్‌జీ మాట్లాడుతూ.. వెనకబడిన ఆరెకటికల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. కార్యక్రమంలో లింగాకారి బాలాజీ, జహంగీర్, కమతేర్, నాగేశ్వర్, ధర్మాజీ, శంకర్, గంగాజీ, మల్లాజీ, సందీప్, మండికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

అచ్చంపేట రూరల్/ బల్మూర్, మార్చి11: ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడా పాఠశాలకు మంగళూరం మండలంలో విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 21న సికింద్రాబాద్ జింఖానా క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీఎంవో తిరుపతయ్య,జిల్లా క్రీడాధికారి భీమ్లా, చంద్రశేఖర్, బయ్యన్న, రాము, వ్యాయమ ఉపాధ్యాయులు నరేశ్, సుధీర్, అంజయ్య, వనిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడారులను ఎంపిక చేస్తున్న ఉపాధ్యాయులు

కోనేరు సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం

అమ్రాబాద్ : పదర మండలంలోని కోనేరు సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో, పాఠశాల ఆవరణలో మంగళవారం శ్రమదానం ద్వారా పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించారు. కార్యక్రమంలో చెంచు యువత కోనేరు సంస్థ ప్రతినిధులు బాలకృష్ణ, యువకులు మల్లయ్య, లింగయ్య ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

- జిల్లా వ్యవసాధికారి చంద్రశేఖర్

అచ్చంపేటరూరల్, మార్చి11: జిల్లాల్లో సేంద్రియ వ్యవసాయ సాగును ప్రోత్సహించి భూమిలో సారాన్ని పెంచుదామని రైతులకు జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోసేవా విభాగం అచ్చంపేట,గ్రామ బళతి సంయుక్తంగా నిర్వహించిన గో ఆధారిత వ్యవసాయంపై మండలంలోని సింగారం బొడ్డుపల్లి కృష్ణయ్య వ్యవసాయ క్షేత్రంలో రైతులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. రైతులు పంటలకు కావాల్సిన మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగు మందులను వాడటంతో పంటల దిగుబడి పెరిగిన భూసారం నశించి భూమి విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి యాజమాన్య పద్ధతులను అవలంభించి ఎక్కువ, తక్కువ నీటిని పంటకు అందిస్తే పంట దిగుబడి తగ్గుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాబోయే కాలంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత కల్గిస్తుందని, జిల్లా 15 క్లస్టర్లను ఎంపిక చేసి నమూనా ఆర్గనిక్ వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహిత,వర్ష మోటర్స్ చైర్మన్ చందంపేట మండలం పాలేపల్లి గ్రామ కుంకుడు కాయ రైతు లోకసాని పద్మారెడ్డి హాజరై మాట్లాడుతూ.. జీవామృతం ద్వారా పండ్ల తోటలు, వ్యవసాయ క్షేత్రాలను లాభసాటిగా మార్చుకోవచ్చునని అన్నారు.

నాగర్‌కర్నూల్ సహాయ సంచాలకులు తక్కెళ్ల వాసు మాట్లాడుతూ.. క్రిమి సంహారక మందులతో భూసారం నశించి భూమి సహజ సిద్ధతను కోల్పోయి విసతుల్యంగా మారిందన్నారు. కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను నమూనాగా ప్రదర్శనగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోఆధారిత వ్యసాయంపై జిల్లాల్లో మరింత రైతులకు అవగాహన కల్పించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయిస్తామని నిర్వాహకులు మధుసూదన్‌రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, అశోక్‌రెడ్డి, సత్యాలు, యాదవ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణయ్య తమ అనుభవాలను పంచుకున్నారు. రైతులు పురుషోతం, నారాయణ, శ్యాంసుందర్, శేఖర్, రమేశ్, సురేశ్‌బాబు, పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

నేటి యువతతోనే రేపటి దేశ ప్రగతి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు ఉస్సేన్‌నాయక్

బహుమతులు అందజేస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు ఉస్సేన్‌నాయక్

నాగర్‌కర్నూల్, మార్చి 11 : నేటి యువతతోనే రేపటి రోజుల్లో దేశ ప్రగతి సాధ్యపడుతుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ఉస్సేన్‌నాయక్ అన్నారు. కేంద్ర యువజన క్రీడా సర్వీసుల శాఖ, మై భారత్, నెహ్రూ యువక కేంద్ర సహకారంతో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. యువ ఉత్సవంలో భాగంగా విద్యార్థులు అనేక రంగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా ఎస్టీ కమిషన్ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోదీ వికసిత్ భారత్‌లో యువతపాత్ర ముఖ్యమైందని, చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు. అనంతరం ఈనెల జరగనున్న జాతీయ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, జిల్లా యువజన అధికారి కోటానాయక్, కళాశాల ప్రిన్సిపాల్స్ రమాదేవి, గౌసియా, రెవెన్యూ అధికారులు, నాయకులు కల్యాణ్‌నాయక్, కట్ట సుదాకర్, సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

లింగాల, మార్చి 11: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళూరం స్థానిక ఎమ్మార్పీస్ కార్యాలయంలో పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో బషీర్‌అహ్మద్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జ్యోతిరాణి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పాండుగౌడ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్య